




మంగళవారం 11 నవంబర్ 2025 | పేజీలు : 10




# రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

మిగతా 2లో

- తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు అండగా ఉండాలి
- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- కొనుగోలు చేసిన ధాన్యానికి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి
- రైతుల్లో భరోసా నింపాలి
- జిల్లా కలెక్టర్ లు,అదనపు కలెక్టర్ లు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

ఎండనక వాననక నిద్ర హారాలు మాని పంటలు పండించిన రైతులకు ఇటీవల తుఫాను పెను విషాదం నింపిందని ఆ విషాదం నుంచి రైతులకు భరోసా కల్పించేందుకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా జిల్లా కలెక్టర్లు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ నుంచి మంత్రులు రాష్ట్ర పౌర సరఫరాల,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ధాన్యం కొనుగోలు పంట నష్టపోయిన రైతులకు అండగా ఉండటం, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు.






Prajavani Government of Telangana
11/10/25, 1:07 PM

Prajavani Prajavani Acknowledgement Receipt

Thanks for the Registration!

| | |
|---|---|
| Name | :MD ABBAS |
| Mobile No. | : 8186913737 |
| Address | :H No 6-3-78/2,MAHABUBNAGAR,HANUMANPURA |
| Village | :MAHABUBNAGAR |
| Mandal | :MAHABUBANAGAR URBAN |
| Grievance Subject | :State Govt : Miscellaneous |

Your Grievance is Registered vide Registration no. MHBDC/E/2025/03347 On 10-11-2025. Please keep the registration number for all future correspondence. Your Grievance is received by Office of the District Collector,Mahabubnagar
Grievance Forwarded To DIST EDUCATIONAL OFFICER



## "బంధుప్రీతి - అన్యాయం నిర్వాహకుల మౌనం"

"పదోన్నతి పంచాంగం - బంధువుకు శుభముహూర్తం.. నిజాయితీకి దుర్ముహూర్తం..!"

మిగతా 2లో

# రాజీమార్గమే రాజా మార్గం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**

**కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్10:**ఈ నెల 15వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్‌లి ఉన్న సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రజలు, కక్షిదారులు పూర్తిగా ఈ స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది ఇరు పక్షాల సమ్మతితో కేసులను త్వరగ,తక్కువ ఖర్చుతో పరిష్కరించే ప్రజలకు ఉపయోగకరమైన అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, వైవాహిక కుటుంబ సమస్యలు, డ్రంకన్ డ్రైవ్, మోటార్ వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం వంటి వివిధ కేసులలో రాజీ కూర్చుకోవచ్చు అని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోరాదు. రాజీ అనేది శాంతికి, పరిష్కారానికి సరైన మార్గం అని పేర్కొన్నారు.

## ఢిల్లీ ఘటన నేపథ్యంలో మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఢిల్లీ ఘటనను దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో సోమ వారం సాయంత్రం సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను మహబూబ్‌నగర్ ఎస్డీపీవో పర్యవేక్షణలో, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, బాంబ్ డిస్పోజల్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ సంయుక్తంగా నిర్వహించారు. ప్రయాణి కుల లగేజీ, వెయిటింగ్ హాల్, ప్లాట్‌ఫారమ్ ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించి అనుమానాస్పద వస్తువులు లేకపోవడం నిర్ధారించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలను అప్రమత్తం గా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ, ఆర్ పీ ఎఫ్ సిబ్బంది మరియు స్థానిక పోలీస్ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...



కల్వకుర్తి నవంబర్ 10( ప్రజా జ్యోతి ) విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు పేర్కొన్నారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో అస్మిత ప్రోగ్రాంలో భాగంగా అథ్లెటిక్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా,ఖేలో ఇండియా,భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను అథ్లెటిక్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

## ఈనెల 12 నుంచి కల్వకుర్తి డిపో నుండి గచ్చిబౌలికి బస్సు సౌకర్యం...

కల్వకుర్తి నవంబర్ 10( ప్రజా జ్యోతి ):ఈనెల12 నుండి కల్వకుర్తి ఆర్టీసీ డిపో ద్వారా నూతన బస్సు సర్వీసు సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ సుభాషిని సోమవారం తెలిపినట్లు మానవహక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోవిందు శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సుభాషిని మాట్లాడుతూ కల్వకుర్తి బస్సు డిపో నుండి మధ్యాహ్నం 3 గంటలకు బస్ బయలుదేరి గచ్చిబౌలికి చేరుకొని తిరిగి సాయంత్రం 6 గంటలకు గచ్చిబౌలి నుండి తిరుగు ప్రయాణం వయా కల్వకుర్తి మీదుగా అచ్చంపేటకు చేరుకుంటుందని తిరిగి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు బయలుదేరి వయా కల్వకుర్తి నుండి ఉదయం 7 గంటల 30 నిమిషాలకు చేరుకొని గచ్చిబౌలికి బయలుదేరుతుందని తెలిపారు.కల్వకుర్తి డిపో మేనేజర్ మేనేజర్ సుభాషినికు,రిజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ లకు తెలంగాణ మనవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోవిందు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1,10,000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని బాధలో ఇబ్బందుల్లో ఉన్న రైతులకు జిల్లా కలెక్టర్లు అధికారులు అండగా నిలవాలని సూచించారు. రైతులు వరి, పత్తి మొక్కజొన్న సోయా పంటలకు తేమ శాతాన్ని తగ్గించకొని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటవెంటనే కొనుగోలు చేపడుతూ డబ్బులు 48 గంటల్లో అందజేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాల సందర్శిస్తూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. మౌలిక సౌకర్యాలు వసతులు కల్పన విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ కొనుగోలు సజావుగా సాగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అత్యంత ముఖ్యంగా నవంబర్ నెలలో సజావుగా కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టర్పొలిన్ కవర్లు గన్ని బ్యాగులు ప్యాడి క్లీనర్లు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని ప్రారంభించాలి**

ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన వెంటనే ఓ.పి.ఎం.ఎస్.లో రైతుల వివరాలు నమోదు చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

జిల్లాలో ప్రతిపాదించిన విధంగా అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ విజయేంధిర బోయి ఆదేశించారు వి. సి.అనంతరం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అధికారులతో వరి, పత్తి, మొక్క జొన్న ధాన్యం కొనుగోళ్ల పై సమీక్షించారు జిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను 151కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, మిగతా 39 కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ డి.ఆర్.డి.ఓ, సహకార శాఖ అధికారులను ఆదేశించారు. ఐ కె పి ద్వారా 107 కేంద్రాలకు గాను 82, సహకార శాఖ ద్వారా 82 కేంద్రాలకు గాను 69 కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యం సుమారు 2 వేల మెట్రిక్ టన్నులు కేంద్రాలకు వచ్చినట్లు అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రంలకు వచ్చిన ధాన్యం ఓ.పి. ఎం.ఎస్.లో రైతు వారీగా ధాన్యం వివరాలు నమోదు చేయాలని అన్నారు.తేమ శాతం,నిర్ణీత ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతి రోజు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సౌకర్యాలు సరిగా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు తాగునీరు ప్యాడి తేమ చూసే మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిస్తే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మొక్క జొన్న కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. పత్తి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోళ్ళు పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రవి నాయక్, వ్యవసాయ అధికారి వెంకటేష్, డిఆర్డిఓ నర్సింహులు, సహకార అధికారి కృష్ణ,జిల్లా సహకార ఆడిట్ అధికారి బైటస్ పాల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “బంధుప్రీతి - అన్యాయం నిర్వాహకుల మౌనం”

మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) పదోన్నతులు పొందడం కోసం పంచాంగం చూస్తే బంధువుకు శుభముహూర్తం, నిజాయితీకి దుర్ముహూర్తం..! కనబడుతుంది. ‘ప్రవీణ విద్యా శాఖ’ పదోన్నతి పంచాంగంలో అర్హతలు ఉన్న వారికి అమావాస్య... ఏమీ లేని వారికి వెన్నెల వెలుగులు విరజిమ్ముతున్నాయి.. మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో పదోన్నతులు ఇప్పుడు పద్ధతిపరమైన ప్రక్రియ కంటే, పద్మపరిచయ పథకంగా మారినట్లుంది. ఒకరి ప్రతిభ, అర్హత, వారి సేవల కంటే “ఎవరి బంధువు, ఎవరి ఆఫీస్‌లో పని చేస్తాడు?” అన్నది ప్రధాన అంశంగా మారిపోయింది.

తాజాగా సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఓ సామాజిక కార్యకర్త ఎం.డి అబ్బాస్ సమర్పించిన ఫిర్యాదు మళ్లీ ఈ నిజాన్నే వెలుగులోకి తెచ్చింది.అమిస్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఎం.డి అబ్దుల్ కలీమ్ టీచర్ కు రావలసిన పదోన్నతి, డీఈఓ కార్యాలయంలోని ఓ సహాయకుని బంధుప్రీతితో బారి.. మదు కడుపులోనే ఆగిపోయిందట! ‘అర్హత ఉన్నవాడు బైట, బంధువు ఉన్నవాడికి అందలం’ ఇదే ఇప్పుడు విద్యాశాఖ లో ట్రెండ్ లో ఉన్న నూతన సూత్రం. అధికారులు కళ్లుపెట్టి చూస్తున్నారంటే, అది అంధత్వం కాదు... బంధుత్వం! ప్రతిసారి ప్రతిభకు ప్రాధాన్యం ఇస్తాం, అవినీతిని సహించము అని చెప్పే విద్యాశాఖ అధికారులు ఇప్పుడు “కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో” అనే మంత్రాన్ని చదువుతున్నారేమో కానీ, న్యాయానికి మార్గం మూసివేస్తున్నారు. విద్యా విలువలు నేర్పే శాఖలోనే బంధుప్రీతి పాఠాలు బోధించబడుతున్నాయంటే, విద్యార్థులు ఏ పాఠం నేర్చుకుంటారు? కలీమ్ లాంటి నిజాయితీగల గురువులు పదోన్నతి కోసం తలుపులు తట్టుకుంటుంటే, “కుటుంబ పాఠశాల”కి చెందినవారు మాత్రం నేరుగా కుర్చీలో కూర్చుంటున్నారు! ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం, అర్హతలకు గౌరవం ఇచ్చే కలెక్టరేట్ ఎక్కడుంది..? లేదంటే ఈ జిల్లాలో పదోన్నతి కూడా ‘పాస్ బుక్’తో కాకుండా ‘పరిచయం బుక్’తో ఇస్తున్నారా? కలెక్టర్ గారు ఒక్కసారి ఈ అంశాన్ని పరిశీలిస్తే చాలు న్యాయం ఎక్కడ మునిగిందో, అన్యాయం ఎక్కడ ముంచెత్తుతుందో,తేలి ఓపోతుంది. ఇంకా ఆలస్యం చేస్తే, విద్యాశాఖలో “పదోన్నతి” అనే పదం కూడా “పదవ బంధం”గా మారిపోవడం ఖాయం.

# కవి, రచయిత అందెశ్రీకి ఘన నివాళి






**కొల్లాపూర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి.**
మంత్రి జూపల్లి క్యాంపు ఆఫీసులో తెలంగాణ ప్రజాకవి అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మునిసిపల్ 11వ వార్డు ఇన్చార్జి బుజ్జి రమేష్ వారితో పాటు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది. 11వ వార్డు ఇన్చార్జి బుజ్జి రమేష్ మాట్లాడుతూ.
తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో సంస్కృతిక పోరాటంలో అందెశ్రీ సేవలు మరువలేని అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు ప్రజా ప్రభుత్వం మంత్రి పదవి ఇస్తామన్నా దానిని తిష్కరించిన ప్రజా కవి అందెశ్రీ. మనిషిని వర్ణించి ఆయన ఎన్నో జానపదలు కవితలు సమాజానికి అందించారు. వ్యవస్థలో జరుగుతున్న వాటిపైన వర్ణించి పాట రూపం కవిత రూపంలో వినిపించిన ప్రజా కవి అందెశ్రీ పాడిన పాటలు కవితలు సమాజానికి గణనీయంగా తగ్గింది మరోసారి జానపదాలు కవితలు మూగబోయినవి. అనంతరం ఆయన జన్మస్థలం వరంగల్ జిల్లా రేబర్తిలో 1961 జులై 8. అందె ఎల్లయ్య జన్మించారు చిన్నతనములోనే తల్లిదండ్రులు దూరమై చిన్ననాటి నుండి ఎంతటి స్థాయి వరకు ఒంటరిగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జీవనంబాట కొనసాగించి అప్పట్లో పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు లేకపోవడంతో గొర్ల కాపరిగా చేరి జీవనం గొర్రెలు మేపుకుంటూ పల్లె జానపదాల పాటలతో కవితలతో జీవితం గడిపారు ఆయన గురువు మట్ట స్వామి శంకర్ ముదిరాజ్. అనంతరం ఆయన పాడిన పాటలు కవితలు విని ఆయనను చేరదీశారు. తరువాత సమాజానికి మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటతో సమాజంలో అందరి మనసులను గెలుచుకున్న ప్రజా కవి వ్యవస్థలో అందరి మనుషులు కదిలించారు ఆయన తల్లి లాంటి పాటలు సమాజానికి ఎన్నో అందించి కవ్వించి మురిపించి ఈరోజు ఆయన లేని లోటు జానపదాలకు కవితలకు కనుమరు.

**చిన్నంబావి మండల్ నవంబర్ 10 ( ప్రజాజ్యోతి)**
మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సి బాలుర హాస్టల్లో సోమవారం సాయంత్రం ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ సోమవారం ఉదయం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారని తెలిసి సాయంత్రం ప్రేయర్ సమయం లో హాస్టల్ విద్యార్థులు,సిబ్బంది,గ్రామస్థులు అందరు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ –ఆయన కేవలం "జయ జయహే తెలంగాణా"రాష్ట్ర గీతం రాశారన్న ఒక్క విషయమే చాలా మందికి తెలుసు.1961 జూలై 18 రోజు తెలంగాణ లోని సిద్దిపేట జిల్లా రేభర్తీ అనే గ్రామంలో జన్మించిన ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య.ఆయనకు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నాడు.ఆయన మన తెలంగాణ రాష్ట్ర గీతం రాయడమే కాకుండా,తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు..ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయన సాహిత్యపరంగా చేస్తున్న సేవలు గుర్తేరిగి ఆయనకు కోటి రూపాయల నజరానా అందించడం జరిగింది.అంతేకాకుండా కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్రరేట్ అందుకుని,2014 లో ఆకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్రరేట్ 2015 లో దాశరథి సాహితీ పురస్కారం,మళ్ళీ అదే సంవత్సరంలో రావురి భరద్వాజ సాహితీ పురస్కారం,2022 లో జానకమ్మ జాతీయ పురస్కారం,2024 లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం అందుకున్నారు.చివరగా లోక్నాయక్ పురస్కారం కూడా అందుకున్నారు. అంతకుముందు ఆయన గురించి పెద్దగా ఎవ్వరికి తెలిసేది కాదు.తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకే జయ జయహె తెలంగాణ గీతంతో ఆయన పేరు చరిత్ర లోకి వచ్చింది. ఆయన తెలంగాణ ఉద్యమం నుంచి మన రాష్ట్రానికి చేసిన సేవలు మరోసారి మనందరం నెమరు వేసుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో విద్యార్థులు,గ్రామస్థులు,వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

**అందెశ్రీ జీవితం స్ఫూర్తిదాయకం**

**గండీడ్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి)** చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో అందె శ్రీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు. అందెశ్రీ వరంగల్ జిల్లా జనగాం వద్ద రేబర్తి గ్రామంలో జన్మించారు. ఇతని అసలు పేరు అందె ఎల్లయ్య తల్లిదండ్రులు లేని తన బాల్యం పశువుల కొట్టంలో మొదలైంది. బుక్కెడు బువ్వ కోసం పశువుల కాపరిగా కూలీగా పనిచేశారు దీనితో ఆయన విద్యకు దూరమయ్యారు. కానీ ప్రకృతిని గురువుగా తీసుకొని పక్షుల కిలకిల రావాలు పైర గాలులు, మట్టి వాసనలు, పొలాల సోయగాలు, ఆయన మనసుకు స్ఫూర్తిగా మారాయి. చిన్నప్పటి నుంచి ఆయన హృదయం ప్రజల కష్టాల పైన స్పందించేది. సాధారణ జీవన నేపథ్యం కలిగిన అందెశ్రీ కవిత్వం తెలంగాణ ఆత్మను ప్రతిబింబించింది. ప్రజల కష్టాలు రైతుల బాధలు మహిళల వేదనలు కార్మికుల పోరాటాలు ఇవన్నీ అతని కవితలో సజీవంగా కనిపించేవి. తెలంగాణ ఉద్యమంలో ఇతని పాటలు ఉద్యమానికి ఊపిరిగా మారాయి.జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతం గా మారి కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. కాకతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ను పొందారు. 2015 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారంతో గౌరవించింది. ఈరోజు 2025 నవంబర్ 10 తారీకు రోజు తుది శ్వాస విడిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




**వెన్నచెడ్ గ్రామంలో...**

**గండీడ్ నవంబర్ 10(ప్రజా జ్యోతి)** వెన్నచెడ్ గ్రామంలో వేకానంద ,ఛత్రపతి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రజాకవి తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ గారికి వివేకానంద స్టాచ్ దగ్గర కొవ్వొత్తులతో,నివాళులు, అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు, మాట్లాడుతూ ఆయన రచించిన రచనలు ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో ఉంటాయని అన్నారు సభ్యులు మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సభ్యులు స్టార్ యువజన సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

**కొల్లాపూర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి** కుడికిల్ల గ్రామం ఎస్సీ కాలనీలో జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ చిత్రపటానికి కొవ్వొత్తి వెలిగించి ఘన నివాళి అర్పించిన దాస్ ఎల్ల పోగు స్వామి కాలనీవాసులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన బరిగెల సోనాక్షి



**మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మిడ్జిల్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బరిగెల సోనాక్షి, జిల్లాస్థాయి లో నిర్వహించిన ఖో–ఖో క్రీడా పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హైమావతి బాల్ రెడ్డి, శశిరేఖ బాలు, మాజీ ఎంపీపీ దీప గోపాల్ రెడ్డి, బరిగెల సుదర్శన్, మాజీ సర్పంచ్ బరిగెల శారదా వెంకటయ్య, జోసెఫ్, ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బరిగెల దేవయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు నరేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయ కులు రాజేశ్వర్, రాఘవేందర్ రెడ్డి, సాయిలు, గౌస్, సంపత్ కుమార్, నరేందర్ రెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి, విజయ్ కుమార్, జహంగీర్, శంకర్, రవీందర్, ప్రతాప్, రవి, అశోక్, రమేష్, పర్వతాలు, ఉమేష్ హాజరై సోనాక్షిని అభినందించారు.

## మరణించిన స్నేహితుడు కుటుంబానికి చేయూత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 10: రోడ్డు ప్రమాదంలో మరణించిన స్నేహితుడు రాజు(చింటూ)వారి కుటుంబానికి అండగా మేమున్నాము అంటూ పదవ తరగతి మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మీ చేతుల మీదుగా 36100/ రూపాయలు అందించారు,రాజు యొక్క మంచితనాన్ని, పాఠశాల దశలో అతనితో ఉన్న అనుబంధాన్ని మిత్రులు గుర్తు చేసుకుని రాజు లేని లోటు కుటుంబానికి తీరని లోటు అన్నారు.ఇంటికి వచ్చిన మిత్రులందరినీ చూచి రాజు తల్లి,భార్య కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఓదారుస్తూ పాఠశాల ఉపాధ్యాయురాలు



లక్ష్మీ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న ఏసమస్య వచ్చినా అండగా మేము ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రాజు యొక్క పదవ తరగతి మిత్రులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## "ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే మా ధ్యేయం" : ఎస్పీ దరావత్ జానకి



మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా ప్రజల సమస్యలు ఆలస్యం లేకుండా పరిష్కారం కావాలంటే పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని, సిబ్బంది సేవాభావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు.సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా ప్రజల నుండి వచ్చిన 12 ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి అంశాన్ని విశదంగా పరిశీలించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం – అదే మా 'సేవ" అని తెలిపారు. గ్రీవెన్స్ డేలో అందిన ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజల సేవలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఎస్పీ జానకి హామీ ఇచ్చారు.

## పింఛన్, ఆర్థిక సహాయం కొరకు ప్రజావాణిలో ఫిర్యాదు



అడ్డాకుల. నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన మంద లలిత తన భర్త చనిపోయి 3 సంవత్సరాలు కావస్తున్న ఒదున ఇంతవరకు పింఛన్ రానందున ఒంటరిగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నానీ దుర్భర జీవితం గడుపుతున్నాని, ప్రభుత్వం నుండి పింఛన్ మంజూరు చేయమని మరియు తనకు ఆర్థికంగా సహాయం చేయమని ప్రజావాణిలో మహబూబునగర్ జిల్లా కలెక్టర్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు. కలెక్టర్ దరఖాస్తును పరిశీలించి మహిళా సంఘం ద్వారా ఈమెకు మహిళ గ్రూపులో చేర్పించి సంఘం నుండి లోను మంజూరు చేయమని డిఆర్డిఏ నరసింహులును ఆదేశించడం జరిగింది. వెంటనే డిఆర్డిఏ నరసింహులు అడ్డాకుల మండలం ఏపీఎం మహేష్ కు చరవాణి ద్వారా మంద లలితను మహిళా సంఘం గ్రూపులో చేర్పించి ఆమెకు లోను మంజూరు చేయమని తెలియజేశారు. ప్రభుత్వం నుండి పింఛను మంజూరు చేయిస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది.

## పెబ్బేర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



పెబ్బేరు నవంబర్ 10 (ప్రజా జ్యోతి ): శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఒలో అయ్యప్ప స్వాముల కు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు. అందులో భాగంగానే కార్తీక 3వ సోమవారం రోజు ఎస్సై యుగంధర్ రెడ్డి, ఎస్సై దివ్య రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, వారి సిబ్బంది సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# అంధత్వ నివారణ ఏకైక లక్ష్యం

**అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ అధినేతలు అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి**

**రెండో రోజు కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం**




నాగర్ కర్నూల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అచ్చంపేట నియోజకవర్గం లోని పేద ప్రజలు అంధత్వంతో బాధపడకుండా ఉండేందుకే.. ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నా మని అనూష ప్రాజెక్ట్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి అన్నారు. సోమవారం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయం చెన్నై వారి సౌజన్యంతో లింగాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న.. కంటి వైద్య శిబిరాన్ని అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ అధినేతలైన అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి సందర్శించి వచ్చినా బాధితులకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా అండపల్లి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ లింగాల ఏజెన్సీ ప్రాంతంలో లోతట్టు ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న, ఆదివాసుల తో పాటు ఈ ప్రాంతంలో దళిత సమాజం ఎక్కువ ఉన్న నేపథ్యంలో కంటి శుక్లాలతో బాధపడుతూ ప్రవేట్ కార్పోరేటర్ ఆస్పత్రుల్లో చూపించు కోవాలంటే కష్టతరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా కంటి చూపుతో ఎవరు బాధపడవద్దు అన్న సంకల్పంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందని అండాపల్లి జలంధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ యొక్క అవకాశాన్ని లింగాల మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత కంటి శిబిరంలో రెండు రోజుల్లో342 మంది పరీక్ష చేయించు కున్నారని, అందులో 23 మంది ఆపరేషన్కు సెలెక్ట్ అయ్యారని వైద్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది గోవర్ధన్ రెడ్డి, శంకర నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు, వైద్య బృందం మాచారం గ్రామం కాంగ్రెస్ యువ నాయకుడు రేనయ్య కంటి శుక్లాల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్ 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు








నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.యువ నాయకుడు మహేష్ జన్మదినం వచ్చిందంటే చాలు మహేష్ యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు ఉంటాయని అనుకోవాలి. ఆపదలో ఉన్నవారికి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తారు. దాదాపు ప్రతి సంవత్సరం మిత్రులు,అభిమానులు కలిసి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తారు. ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు,భోజనం పంపిణీ చేస్తారు. మహేష్ జన్మదినం వస్తుందంటే చాలు జిల్లాలో ని పలు గ్రామాలలో కాకుండా పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా,ఫుట్పాక్, గుర్మిట్కల్ తదితర గ్రామాల నుంచి వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అభిమానులు, మిత్రుల మధ్య సేవ కార్యక్రమంలో యువ మహేష్ పాల్గొని నిర్వహిస్తారు.అలాగే ఈ సంవత్సరం కూడా మహేష్ జన్మదినం సందర్భంగా 4 అంగన్వాడీ స్కూల్ లో చిన్న పిల్లలకు పలకలు,బుక్స్,చాక్లేట్,ప్లేట్స్, గ్లాస్ లు పంపిణీ చేశారు గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బ్రెడ్, అన్నదానం అందించారు.యువకులు అందరూ ముందు కు వచ్చి రక్తదాన శిబిరంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.అలాగే నారాయణపేట లోని వివిధ గ్రామాలలో మహేష్ జన్మదినని పురస్కరించుకొని గ్రామాలలో స్టేజ్ వేసి చిన్నపిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. కర్ణాటక నుండి కూడా మహేష్ ఆత్మీయులు ఫ్రెండ్స్,అభిమానులు పెద్ద ఎత్తున నారాయపేటకు వచ్చి పెద్ద పులమలతో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కేంద్రం లోని వివిధ వార్డుల యువకులు, చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాలు వచ్చి యు.మహేష్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు





నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్10: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాధితులకు అందజేశారు.నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి, సోమవారం కొత్తపల్లి మండల నిడ్జింత గ్రామ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి గారి సహాయనిధి చెక్కులు అందజేశారు.వారు మాట్లాడుతూ నిరుపేద లకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి అని తెలియజేశారు.కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ నాగేష్ గౌడ్. బాల రాజ్ వెంకట్రామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొ న్నారు.చెక్కు అందు కున్న బాధితులు లోకుర్తి మరియమ్మ చెక్కు ఆమె భర్త లోకుర్తి సుకుమార్ కు 56000, బోయిని రాజుకు 60000 రూపాయల చెక్కులు అందజేశారు.

## ప్రజావాణికి 27 ఫిర్యాదులు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్10:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణం ఆపండి



**గండీడ్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి)** బండమీది తండ రోడ్డు మన్సూర్ పల్లి దగ్గర ముస్లింలు అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదు నిర్మాణానికి సిద్ధమవుతున్నారు. అట్టి భూమి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాజులం పుల్లమ్మ గాజుల హనుమయ్య గోపాల్ గౌరమ్మ కృష్ణయ్య వంశపారపర్యంగా లావని పట్ట పొంది అనుభవిస్తున్నారు కానీ కొంతమంది ముస్లింలు మసీదు నిర్మాణం చేయుటకు పూనుకున్నారు. వినతి పత్రం రెవెన్యూ అధికారి ఆర్ ఐ గారికి అందించడం జరిగింది గండిడ్ మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గిరమోని అంజలయ్య గండిడ్ మండల బిజెపి అధ్యక్షులు కె విజయ్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరహరెడ్డి ఉపాధ్యక్షులు మల్కయ్య భద్రేశ్వర్ కిసాన్ మోక్ష అధ్యక్షులు వెంకటేష్ శేఖర్ యాదగిరి కేశవులు రాజు పాల్గొనడం జరిగింది.

## కల్వకోల్ గ్రామంలో గంగమ్మ విగ్రహా, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం



**చిన్నంబావి మండల్ (6న్యూస్)** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పరిధి లోని కొప్పునూరు గ్రామం నుండి నాగర్ కర్నూల్ జిల్లా పెద ్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామంలో గంగమ్మ విగ్రహా,ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంనకు కల్వకోలు గ్రామం గంగపుత్ర సంఘం వారి ఆహ్వానం మేరకు గంగమ్మ విగ్రహా,ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడ్యాల శ్రీనివాస్ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు తెలుగు మధు, పరమెష్,రాముడు, నారాయణ తదితరులను శాలువాతో కప్పి వారిని ఆహ్వానించారు. పెబ్బేటి మల్లికార్జున్,కొల్లాపూర్ కృష్ణయ్య,నరసింహా,కల్వకోలు గ్రామ అధ్యక్షులు మల్లేష్,యువకులు,గ్రామ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్

### చరిత్రలో మొదటిసారిగా అలంపూర్ ఎక్స్ రోడ్‌లో ఉన్న ప్రయాగ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ టోర్నమెంట్ కి ఆహ్వానం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** నవంబర్ 10:2025 11-10 రోజున మనపాడు, ఉండవెల్లి మరియు అలంపూర్ మండలాల ప్రైవేటు మరియు గవర్నమెంట్ పాఠశాలల కు ఇంటర్‌స్కూల్ ఖో-ఖో అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ టోర్నమెంట్‌ను నిర్వహించింది,ఈ ప్రాంతం అంతటా యువ అథ్లెట్లు జట్టు కృషి మరియు క్రీడా స్ఫూర్తిని ఉత్సాహంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో మొత్తం 21 జట్లతో 13 పాఠశాలల నుండి పాల్గొని అత్యున్నత గౌరవాల కోసం ఉత్సాహంగా పోటీ పడ్డారు.ఈ టోర్నమెంట్ విద్యార్థులలో శారీరక దృఢత్వం క్రమశిక్షణ మరియు అంతర్-పాఠశాల స్నేహాన్ని ప్రోత్సహించ డానికి ఒక వేదికగా ఉపయోగపడింది. మనపాడు మరియు ఉండవెల్లి ఎంఈఓ శివ ప్రసాద్ మరియు జోగులాంబ గద్వాల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు తమ ప్రేరణాత్మక మాటలతో విద్యార్థులను ప్రేరేపించారు మరియు సమగ్ర విద్యలో క్రీడల



ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. క్రీడలను ప్రోత్సహించడం మరియు సమగ్ర విద్యార్థుల అభివృద్ధిపై పాఠశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తూ ప్రయాగ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ కార్యక్రమాన్ని గొప్ప సమన్వయం మరియు ఉత్సాహంతో నిర్వహించింది.అత్యుత్తమ ప్రదర్శనలు మరియు క్రీడా స్ఫూర్తికి గాను పాల్గొన్న అన్ని జట్లకు విజేతలకు యాజమాన్యం హృదయపూర్వక అభినందన లు తెలియజేశారు.

## బొల్లారం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించిన మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యాలయాన్ని పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడతు పార్టీ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించాలని, రైతు, కూలీ, కార్మిక వర్గానికి, మహిళ సభంద వర్గాల సమస్యలను చెప్పుకునే విధంగా పార్టీ కార్యాలయం , పార్టీ నాయకులు పనిచేయాలన్నారు. ఇప్పుడున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్య చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలకై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ బాలగౌడ్, సిపిఎం మండల నాయకులు కృష్ణయ్య, నాగరాజ్, వెంకటస్వామి, గ్రామ నాయకులు వెంకట్ స్వామి,తిరుపతయ్య, రామకృష్ణ, కురుమయ్య, రంగస్వామి, శ్రీనివాసులు, కురుమయ్య, పరమేష్, సురేష్, కృష్ణయ్య పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల డీఎంహెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన జె.సంధ్యా కిరణ్ మై




**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 10:** జోగులాంబ గద్వాల జిల్లా లో న వా త ్ న డిఎంహెచ్ఓ గా డాక్టర్ జె.సంధ్య కిరణ్ మై సోమవారం రోజున బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డిఎంహెచ్ ఓ ను శాలువా,బొకేతో సన్మానించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే.సిద్ధప్ప,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డిప్యూటీ డిఎంహెచ్ ఓ శాల బాబుకేతో సన్మ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.రాజు,డాక్టర్ ప్రసన్న రాణి,డాక్టర్ రిజ్వానా తస్వీర్,డి పి హెచ్ ఎన్ ఓ వరలక్ష్మి,డీడియం రామాంజనేయులు, డీఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్,హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి సన్మానించారు.



## మహబూబ్‌నగర్ మైనారిటీ అర్బన్ కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణంలోని మైనారిటీ అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, భోజనాల తయారీ ప్రాంతాన్ని పరిశీలించి పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే నిత్యావసర సరుకులు నిల్వ ఉంచిన స్టోర్‌రూమ్‌ను పరిశీలించి సరుకుల నాణ్యత, కూరగాయల తాజాదనంపై ప్రత్యేక దృష్టి సారించారు. తర్వాత పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలతో మాట్లాడుతూ “క్రమశిక్షణతో చదువుకుంటేనే ఉన్నత మార్కులు సాధించవచ్చు. లక్ష్యాన్ని నిర్ణయించుకుని దిశానిర్దేశంతో కృషి చేయండి” అని సూచించారు.

## మోసపూరిత పద్ధతులపై కళాశాల విద్యార్థులకు అవగాహన.ఎస్ ఐ కే రాణి




**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజు మానవ అక్రమ రవాణా పై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు వారు విద్యార్థులతో మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా గురించి మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి,దాని దుష్ప్రభావాలు, దానికి దారితీసే కారణాలు, మోసపూరిత పద్ధతులు మరియు వాటి నుండి రక్షణ పొందే మార్గాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ భద్రత, జాగ్రత్తలు, మరియు చట్టపరమైన సహాయం పొందే విధానాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.శివగౌడ్, విద్యార్థి కౌన్సిలర్ కల్పన బోధనా మరియు బోధనేతర సిబ్బంది, అలాగే పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీకి స్థల పరిశీలన



పెబ్బేరు నవంబర్ 10 (ప్రజా జ్యోతి): అయ్యవారిపల్లి గ్రామం లోని గట్టు దగ్గర అగ్రికల్చర్ యూనివర్సిటీ కి స్థలం పరిశీలిం చడానికి అగ్రికల్చర్ జిల్లా ప్రొఫెసర్లు శంకర్ ,కృష్ణ పెబ్బేర్ ఎమ్మార్వో మురళీధర్ గౌడ్, సర్వేర్ వెంకటలక్ష్మి గ్రామ జిపిట భూపాల్ రావడం జరిగింది ఇట్టికార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కారపాకుల వెంకట రాములు , దయాకర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ , యాపర్ల రాంరెడ్డి , రాంపురం సత్యనారాయణ రెడ్డి, అయ్యవారిపల్లి ముత్త లక్ష్మణ్ నాయుడు, ప్రెసిడెంట్ ముకుంద గౌడ్ ప్రభాకర్ గౌడ్, బాలకృష్ణ నాయుడు, ఖదీర్ పాషా, బాలరాజు శెట్టి , భాస్కర్ యాదవ్ నవీన్ నాయుడు ,చింటూ సాగర్, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు

## వాటర్ బాటిల్ తో యాక్సిడెంట్ జాగ్రత్త



కొల్లాపూర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి. కారు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఒక చేత డ్రైవింగ్ చేసుకుంటూ ఇంకో చేత వాటర్ బాటిల్ తీసుకొని వాటర్ తాగుతారు తర్వాత బాటిల్ ని బయటికి పాడవేయకుండా కారులోనే వదిలేస్తారు అలా వదిలేసిన వాటర్ బాటిల్ ఎక్స్ లెటర్ బ్రేక్ దగ్గరలో ఉంటుంది. అలా చేయడం వలన డ్రైవింగ్ చేస్తు ముంగట వాహనాన్ని ఓవర్టెక్ చేయడానికి వేగం పెంచి ముందుకు వెళు తుంటారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది అనేకమార్లు సూచనలు ఇచ్చారు అనంతరం ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వారి మాటలు మదిలో తలుచుకొని ఇంటిలో నిన్ను నమ్ముకుని బతుకుతున్న కుటుంబ సభ్యులను తలచుకొని మీరు డ్రైవింగ్ మరియు జాగ్రత్త తీసుకోవాలి అనంతరం మీరు తాగి పడి వేసిన వాటర్ బాటిల్ వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. కారులో వాటర్ తాగిన తర్వాత వాటర్ బాటిల్ పక్కన పడవేయండి లేదా వెనక డిక్కీలో వేయండి ఇట్టి విషయాన్ని మదిలో పెట్టుకొని మరువకండి ట్రాఫిక్ పోలీసు హెచ్చరికలు మిమ్ములను నమ్ముకున్న వాళ్లను వమ్ము చేయకండి.

## పాము కాటుతో యువరైతు మృతి



పెబ్బేరు నవంబర్ 10 (ప్రజా జ్యోతి ):సూగూర్ గ్రామానికి చెందిన కుమ్మరి జయరాము లు, వయసు 44, ఉదయం తన యొక్క భార్యకు యరాలు అయినా వసుంధర ఫోన్ చేసి జయరాములుకి పొలం దగ్గర పాము కరిచిందని తనకు జయరాములు యొక్క చిన్నాయన వెంకటస్వామి పక్క పొలంలో పనిచేస్తున్నప్పుడు జయరాములు చెప్పినాడని ఫోన్ చేసి చెప్పడంతో వసుంధర జయరాములు భార్యకు చెప్పడం జరిగింది. వెంటనే మృతుని భార్య మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి జయరాములు ని ప్రభుత్వ ఆసుపత్రి వనపర్తికి తరలించగా అక్కడ డాక్టర్ గారు పరీక్షించి జయరాములు చనిపోయినట్లు నిర్ధారించడం జరిగింది. మృతునికి ఒక పాప రిషిక, ఒక బాబు వరుణ్ తేజ్ సంతానం కలరు. మృతుని భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది

# గట్లను కూల్చి కబ్జాలు చేస్తున్న పట్టించుకోరా

**ప్రభుత్వ భూముల్ని కాపాడాలి**

**శివ వర్మ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



కొల్లాపూర్ నవంబరు 10 ప్రజా జ్యోతి. ఎల్లూరు శివారులో గల నల్లమల్ల రిజర్వ్ ఫారెస్టు భూమిని సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించి కొల్లాపూర్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బాన్సీ లాల్ కు వినతి పత్రం సమర్పించిన సిపిఎం పార్టీ నాయకులు. నల్లమల్ల రిజర్వ్ ఫారెస్ట్ పక్కలో ఉన్న సర్వే 11నెంబరు 359 360 364 365 మొత్తం 48 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ప్రైవేటు భూమి అని గుట్టలను తోలుస్తూ లక్షలాది చెట్లను అక్రమంగా తొలగించి ఎటువంటి ఆనవాలు లేకుండా చేసి భూమి స్వభావాన్ని మార్చి ఈ భూమి 1995 96 వరకు సీలింగ్ భూమి సర్కారు భూమి అని రెవిన్యూ రికార్డులలో స్పష్టంగా ఉంది కానీ ఈ మధ్యకాలంలో 2009- 2010 సంవత్సరాలకు మధ్యలో జటప్రోలు రాజా అయినటువంటి ఆదిత్య లక్ష్మణరావు సోదరి సుధారాణి పైన పట్టా ఉంది అని చెప్పి హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ కి చెందినవారు కొనుగోలు చేసి అని ఇక్కడ సమాచారం ఉంది ఇది రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమి ఏ విధంగా పట్టాభూమి అయిందో సమాధానం చెప్పాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శివవర్మ ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారుల పై ధ్వజమెత్తారు.మొత్తం ప్రక్రియలో పూర్తిగా చట్టాలను అన్నింటిని పక్కన పెట్టేసి వ్యక్తుల ఇష్టానుసారంగా రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు కళ్ళు మూసుకొని వారికి సహకరిస్తున్నారు కానీ అడ్డుకునే పరిస్థితి లేదు ఇక్కడ చెట్లు పీకాలన్న భూమి స్వభావాన్ని మార్చాలన్న వాల్టా చట్టం ప్రకారంగా అనుమతి తీసుకోవాలి ఈ విధంగా చేయాలి ఫారెస్ట్ రెవిన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు ఏర్పరచాలి అని ఫారెస్ట్ రెవెన్యూ చట్టాలలో ఉంది ఈ భూములకు మాత్రం వారు కొనుగోలు చేసిన భూమికి చుట్టూ ఫినిషింగ్ చేసేయడం జరిగింది అదేవిధంగా పక్కన 5 ఎకరాల ఫారెస్టు భూములను చెట్లను కొట్టివేయడం జరిగింది దాన్ని కూడా ఆక్రమించుకుంటే ఫారెస్ట్ అధికారులు ఇది మాది అని అబ్జెక్షన్ చేయడం జరిగింది కానీ చెట్లను కొట్టేస్తే ఫారెస్ట్ అధికారులు చట్టపరంగా ఎటువంటి యాక్షన్ తీసుకున్నారని వారు చెప్పవలసిన బాధ్యత ఉంది దీనిని తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం ఈ భూముల పైన భూమి స్వభావం మారాలంటే దానికి అనేక పరిధులు చ ట్టాలు ఉన్నాయని ఏది లేకుండా ఇక్కడ భూమిని చదును చేయడం జరుగుతుంది కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేని విడలా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందరిని పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి సలీం అశోక్ బత్తిని రాజు సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ ఓ లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ ప్రారంభం



మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో పోలీసు సేవలను ప్రజలకు మరింత సమాచారపరంగా బలోపేతం చేయడం లక్ష్యంగా, హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ సురక్ష వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “పి ఆర్ ఓ ల బాధ్యతలు ప్రజలతో పోలీసుల మధ్య వారధిగా ఉంటాయి. కాబట్టి నిజాయితీ, నైపుణ్యం, వేగవంతతతో తమ విధులు నిర్వర్తించడం అత్యవసరం. ప్రజల సమస్యలను సమగ్రంగా సేకరించి, అధికారుల ముందుకు సరైన సమాచారం రూపంలో ఉంచడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుంది” అని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఐ జీ పీ రమేష్ రెడ్డి, రక్షిత మూర్తి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపిరెడ్డి, మరియు పలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎస్. శ్రీనివాసులు (మహబూబ్‌నగర్), సి. వెంకట్ రాములు (నారాయణపేట), నవీన్ (గద్వాల్), రాజా గౌడ్ (వనపర్తి), మల్లేష్ (నాగర్‌కర్నూల్) తదితర పి ఆర్ ఓ లు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పి ఆర్ ఓ లు ఈ శిక్షణలో హాజరయ్యారు.

## భూమిలేని పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలంటూ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ధర్నా



మహబూబ్ నగర్ నవంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ర్యాలీతో కూడిన ధర్నా నిర్వహించబడింది. ఈ ధర్నా ప్రధాన ఉద్దేశ్యం హన్వాడ మండల పరిధిలోని సర్వే నంబర్ 718 కింద ఉన్న ప్రభుత్వ మిగులు భూములపై గత 14 ఏళ్లుగా పేద కూలీ కుటుంబాలు వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నప్పటికీ, వారికి ఇంకా పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వకపోవడంపై నిరసన తెలపడం జరిగింది. హన్వాడ తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు అన్ని రిపోర్టులతో సహా మెమోరాండం సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు పేద రైతులకు పట్టాదార పాసుబుక్కులు అందజేయలేదని వారు విమర్శించారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే కూడా పేదల పక్షాన ఉన్నప్పటికీ, అధికార స్థాయిలో ఇంకా చర్యలు చేపట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టగల వెంకటయ్య, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. నాగన్న, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వరమ్మ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి జి. నరసింహులు, మరియు అనేకమంది భూమిలేని పేదలు పాల్గొన్నారు.